సాక్షి
కృష్ణాజిల్లా
శనివారం ౹ 5 ౹ ఆగస్టు ౹ 2023



పంచహారతుల సేవలో..

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై పంచహారతుల సేవలో దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు దంపతులు పాల్గొన్నారు.



24,002 మిర్చి బస్తాల విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మిర్చి యార్డుకు శుక్రవారం 21,578 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 24,002 బస్తాలు అమ్మకాలు జరిగాయి.

సెప్టెంబరు 9న జాతీయ లోక్ అదాలత్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో సెప్టెంబరు 9న జాతీయ లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్అదాలత్‌ను అన్ని కోర్టుల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు.



న్యూస్‌రీల్

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): జిల్లాలోని నిరుద్యోగ యువతకు తమ సంస్థ ఆధ్వర్యంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో రెండు నెలలు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా అధికారి నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ఉత్తీర్ణులైన వారు శిక్షణకు అర్హులని, విద్యాధరపురంలోని బీసీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఆవరణలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన వారికి ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు చూపిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 9 తేదీలోపు ఆధార్ కార్డు, ఈ–మెయిల్ ఐడీ, మొబైల్ నెంబరుతో బీసీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. ఇతర వివరాలకు 98667 95010, 78428 17348 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పాఠశాలలో జేసీ ఆకస్మిక తనిఖీ



మచిలీపట్నంటౌన్: జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్ నగరంలోని రుస్తుంబాద మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలను(పార్క్ స్కూల్) శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో కలిసి కూర్చుని పలు పాఠ్యాంశాల బోధనపై ఆరా తీశారు. జీర్ణ వ్యవస్థను వివరించాలని ఆమె కోరారు. ఓ విద్యార్థిని బోర్డుపై జీర్ణవ్యవస్థ చిత్రాన్ని గీసి వివరించింది. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని పద్మజ విద్యార్థులకు పాఠం చెప్పకుండానే నోట్స్ రాయించడంపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఇలా చేస్తే పాఠాలపై అవగాహన ఎలా పెరుగుతుందని ఆమె ప్రశ్నించి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని డీవైఈవో యుపీ సుబ్బారావును ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠాలపై ఉన్న అవగాహనను పరిశీలిస్తామన్నారు. స్కూల్లో మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పాల్గొన్నారు.

10 వరకు నవోదయ ప్రవేశాలకు దరఖాస్తులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు ఈ నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఐదో తరగతి విద్యార్థులకు 2024–2025 విద్యా సంవత్సరంలో నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశానికి జరిగే జేఎన్‌వీఎస్‌టీ–2024 పరీక్షను వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుందని, హాస్టల్ వసతి ఇతర వసతులను కల్పిస్తారని వివరించారు.

లక్ష్య సాధనకు క్రీడలు దోహదం

విజయవాడ స్పోర్ట్స్: జీవితంలో లక్ష్య సాధనకు క్రీడలు దోహదపడతాయని డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(డీసీపీ) విశాల్‌గున్ని అన్నారు. రెండో రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ శుక్రవారం పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైంది. డీసీపీ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే క్రీడా సాధన చేస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. ఏపీ టేబుల్‌టెన్నిస్ సంఘ కార్యదర్శి పి.విశ్వనాథ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్ల నుంచి 530 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి కొల్లేరు జోనల్ ఫుట్‌బాల్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: కొల్లేరు జోనల్ సబ్ జూనియర్ (అండర్–13) ఫుట్‌బాల్ పోటీలను ఈ నెల 5వ తేదీ శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వై.శేషగిరిరావు, చక్రవర్తి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని డాన్‌బాస్కో స్కూల్‌లో ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. కొల్లేరు జోనల్ పరిధిలోని ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు జట్లు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలు 6వ తేదీ ఆదివారం ముగుస్తాయన్నారు.

జోరుగా పసుపు సాగు

- జాగ్రత్త వహిస్తే లాభదాయకం
- కృష్ణాలో 2,200 హెక్టార్లలో, ఎన్టీఆర్ జిల్లాలో 437 హెక్టార్లలో సాగు

కంకిపాడు: ఉమ్మడి కృష్ణా జిల్లాలో పసుపు సాగు పనులు పరుగు తీస్తున్నాయి. వాణిజ్య పంటల్లో ప్రధానమైనది పసుపు. రైతులు యాజమాన్య చర్యలపై దృష్టి పెట్టారు. సాగులో జాగ్రత్తలు తీసుకుంటే లాభదాయకంగా ఉంటుందని లేకపోతే నష్టాలు తప్పవని ఉద్యానశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. తొలకరి వర్షాల తర్వాత వాతావరణం తెరపివ్వగానే రైతులు పొలాల అదును పోకుండా దుక్కులు దున్ని పసుపు విత్తనం నాటే పనులు చేపట్టారు. ప్రగతి, శేలం, మైదుకూరు, టేకూరుపేట, బీఎస్ఆర్–2, వంటి విత్తన రకాలను ఎంపిక చేసుకుని సాగు చేస్తున్నారు. ప్రస్తుతం సాగు పనులు తుదిదశలో ఉన్నాయి. ముందస్తుగా సాగు చేసిన పొలాల్లో పసుపు మొక్క దశలో ఉంది.

పంట సంరక్షణకు చర్యలు

ఈ ఏడాది కృష్ణా జిల్లాలో 2,200 హెక్టార్లలోనూ, ఎన్టీఆర్ జిల్లాలో 437 హెక్టార్లలోనూ పసుపు సాగు జరుగుతుందని ఉద్యానశాఖ అధికారుల అంచనా. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పసుపు మొక్క తోటలు, విత్తనం నాటిన పొలాల్లో భారీగా వాన నీరు నిలిచిపోయింది. నీటిని రైతులు బయటకు మళ్లించి, నాటిన విత్తనం కొమ్ములను, మొక్క దశలో ఉన్న పంటను కాపాడుకునే పనిలో ఉన్నారు. పంట సంరక్షణకు అవసరమైన యాజమాన్య చర్యలను చేపట్టారు.

ఇలా చేస్తే లాభదాయకం

- పసుపు విత్తనం నాటే సమయంలో తీసుకున్న జాగ్రత్తలే పంట దిగుబడిపై ప్రభావం చూపుతాయి. సాళ్ల మధ్య అడుగున్నర దూరం ఉండాలి. విత్తనాన్ని 15 సెంటీమీటర్ల దూరంలో నాటుకోవాలి.
- దగ్గరగా వేస్తే మొక్కలకు సూర్యరశ్మి అందదు. మొక్క బారుగా పెరుగుతుంది. నాణ్యమైన 3–4 అంగుళాల బారు కొమ్ములు తయారు కావాలంటే మొదటి మూడు, నాలుగు నెలలు అయ్యేసరికి 6 సెంటీమీటర్ల మట్ట/ మొదలు సైజు 7–8 సెంటీమీటర్ల వెడల్పు ఆకులు తయారైతే ఆరోగ్యకరమైన దుంపలు తయారవుతాయి.
- ఆఖరి దుక్కిలో ఎకరాకు 200 కిలోల వేపపిండి వేస్తే మంచిది. వేయకపోతే ప్రస్తుతం వేపపిండి వేసుకోవచ్చు.
- సాధ్యమైనంతవరకూ పసుపులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. ఎకరాకు మూడు కట్టలు యూరియా, మూడు కట్టలు సూపర్, కట్టన్నర పొటాష్ సరిపోతుంది. ఇది మూడు సార్లు ఐదు నెలల లోపు వేసుకోవాలి.
- దుంప నేలలో ఊరే సమయంలో అంటే అక్టోబరు నెలలో ఎకరాకు 200 కేజీలు వేపపిండి మళ్లీ వేసుకోవాలి. దుంప పుచ్చు ఆశించకుండా ఉంటుంది.
- కలుపు సమస్యను నివారించుకోవాలి. దీనికి వరి పొట్టు, మినప పొట్టు, ఎండుగడ్డితో సాళ్లలో కప్పితే 50 శాతం కలుపు ఆగిపోతుంది. కలుపు సమస్య ఏర్పడితే పిండిమిథాలిన్ ఫ్లూక్లోరాలిన్, అట్రాజిన్ మందులను వాడుకోవాలి.
- పంటను ఆరుదల మీద పెంచాలి. మరీ ఎక్కువ, మరీ తక్కువ నీటి తడి రెండూ మంచిది కాదు. డ్రిప్ నీటి పారుదల ఉత్తమమైంది. నీటి తడులు జాగ్రత్తగా అందించాలి.





మట్టి కప్పుతూ సాళ్లు చేస్తున్న రైతుకూలీ, ఇన్‌సెట్.. నాటేందుకు సిద్ధంగా ఉంచిన పసుపు విత్తన కొమ్ములు

వీరిని సంప్రదించాలి


ఉద్యాన అధికారి, అవనిగడ్డ :	79950 86884
పామర్రు :	79950 86895
ఉయ్యూరు :	79950 86896
కంకిపాడు :	79950 86881

జాగ్రత్తలు వహిస్తే లాభం



పసుపు సాగు వాణిజ్యపరంగా ఎంతో లాభాలు ఇస్తుంది. సాగు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. పంటకు నీటి తడులు సమర్థంగా ఇవ్వాలి. ఇష్టానుసారం ఎరువులు వాడకూడదు. ఖర్చులు పెరుగుతాయే కానీ ఉపయోగం ఉండదు. పంటకు అవసరమైన ఎరువులు వాడాలి. ఉద్యానశాఖ ఇచ్చే సూచనలు పాటించి యాజమాన్య చర్యలు చేపట్టాలి.

– జె.జ్యోతి, జిల్లా ఉద్యానశాఖాధికారి, కృష్ణా జిల్లా



ఆత్మీయ స్వాగతం

విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన ఆప్కాబ్ వజ్రోత్సవంలో ముఖ్యఅతిథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సమష్టి కృషితో ‘ఉత్తమ గుర్తింపు’

కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీబీ) రాష్ట్ర ఉత్తమ సహకార కేంద్ర బ్యాంక్‌గా ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఆ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సమష్టి కృషి, రైతుల సహకారంతోనే ఇది సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు. నగరంలోని ఏ కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన ఆప్కాబ్ వజ్రోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంజీ రోడ్డులోని కేడీసీసీబీ ప్రాంతీయ కార్యాలయంలో బ్యాంక్ డైరెక్టర్లతో ఆమె సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ సాధించిన ప్రగతిలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. కేడీసీసీబీని ఉత్తమ సహకార కేంద్ర బ్యాంకుగా గుర్తించిన ఆప్కాబ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్‌కు తొలిసారిగా మహిళను చైర్‌పర్సన్‌గా నియమిస్తూ అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు కె.రవిశంకర్, జి.రవీంద్ర రాణా, జి.పెద వెంకయ్య, టి.వెంకటకృష్ణారావు పి.సుజాత, బి.రాణి పాల్గొన్నారు.



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నుంచి మెమొంటో తీసుకుంటున్న తాతినేని పద్మావతి

మంటాడకు నవోదయం



ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన సిమెంట్ రోడ్డు



రెడ్డిపాలెంలో సిమెంట్ రోడ్డు

- కోటి రూపాయలతో అంతర్గత రోడ్ల నిర్మాణం
- ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ

పమిడిముక్కల: గత ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురైన మంటాడ గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రోడ్లకు కొత్తరూపు వస్తోంది. గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఆరువేలకు పైగా జనాభా ఉన్నారు. మంటాడ నుంచి ఇందిరమ్మ కాలనీ మీదగా ప్రధాన రహదారిని కలిపే రోడ్డు, గ్రామంలో నుంచి ప్రధాన రోడ్డును కలిపే దారులు పూర్తిగా దెబ్బతిన్నాయి.

మంటాడ శివారు గ్రామాలైన రెడ్డిపాలెం, ఇందిరమ్మ కాలనీలు పల్లంలో ఉండటంతో చినుకు పడితే జలమయమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులపై మంటాడ పంచాయతీ అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలు దృష్టి సారించించారు.


రూ.కోటి నిధులు మంజూరు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ గ్రామంలో పర్యటించి రోడ్లు, డ్రెయిన్లను పరిశీలించారు. రెడ్డిపాలెం, ఇందిరమ్మ కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరిని మంటాడ తీసుకెళ్లి రెడ్డిపాలెం, ఇందిరమ్మ కాలనీలను చూపించారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంపీ, జీజీఎంపీ, ఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ నుంచి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించారు. ఇందులో రూ.50 లక్షల ఎంపీ నిధులు ఉన్నాయి.

తొమ్మిది సిమెంటు రోడ్ల అభివృద్ధి

ఈ నిధులతో 9 సిమెంట్ రోడ్లు, 4 జీఎస్‌బీ రోడ్లు వేశారు. మరికొన్ని రోడ్లు వేయాల్సి ఉంది. కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు మోక్షం కలిగింది. దీంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు, ఎంపీ బాలశౌరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మంటాడలో మిగిలిన రోడ్లను అభివృద్ధి చేసి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడానికి ఎంపీ, ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు.


మోడల్ విలేజ్‌గా..



ఎంపీ వల్లభనేని బాలశౌరి సహకారంతో మంటాడ గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. గడప గడపకు తిరిగినప్పుడు సమస్యలను తెలుసుకొన్నాను. గ్రామంలో మిగిలిన రోడ్లను అభివృద్ధి చేస్తాం. మౌలిక వసతులు కల్పిస్తాం.

– కైలే అనిల్‌కుమార్, పామర్రు ఎమ్మెల్యే


రోడ్లు నిర్మించారు



ఇందిరమ్మ కాలనీ లోతట్టు ప్రాంతం. వర్షం పడితే జలమయమే. గడపగడపలో సమస్య చెప్పిన వెంటనే ఎమ్మెల్యే అనిల్‌కుమార్ స్పందించి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. రోడ్లు నిర్మించినందుకు కృతజ్ఞతలు.

–దారపు రమాదేవి, ఇందిరమ్మ కాలనీ

ఇంత అభివృద్ధి గతంలో చూడలేదు



రెడ్డిపాలెం ఏర్పడి 40 ఏళ్లు అవుతుంది. రోడ్లు, డ్రెయిన్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నాం. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చారు. సిమెంట్ రోడ్లు వేశారు. కాలనీ వాసులం ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం. ఇంత అభివృద్ధి గతంలో జరగలేదు.

– కంభపు రాంబాబు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్, రెడ్డిపాలెం

యువతి పొట్టలో వెంట్రుకల చుట్ట

- తీవ్రమైన కడుపు నొప్పితో ప్రభుత్వాస్పత్రికి రాక
- శస్త్ర చికిత్స చేసి వెంట్రుకల తొలగింపు

లబ్బీపేట(విజయవాడతూర్పు): యువతి పొట్టలో చుట్టుకుపోయి గొంతు వరకూ వ్యాప్తి చెందిన వెంట్రుకలను ప్రభుత్వ ఆస్పత్రి జనరల్ సర్జరీ వైద్యులు శస్త్ర చికిత్స చేసి తొలగించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రి జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ కె.అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం... కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం గడ్డిపాడు గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న 18 ఏళ్ల యువతి వెంట్రుకలు చుట్టుకుని మింగుతుండేది. కొంతకాలానికి అవి పొట్టలో చుట్టుకుపోయి క్రమేణా గొంతులోకి వ్యాప్తి చెందాయి. దీంతో ఏమీ తినలేని, తాగలేని పరిస్థితుల్లో తీవ్రమైన కడుపునొప్పి, వాంతులతో బాధితురాలు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. తొలుత గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు పరీక్షించి ఎండోస్కోపీ ద్వారా తొలగించాలని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. దీంతో ఆమెకు శుక్రవారం సర్జన్‌లు దుర్గారాణి, చందన ప్రియాంక, గాయత్రి, ప్రవీణ్‌కుమార్‌లతో పాటు, ఎనస్థీషియన్‌లు ఏవీరావు, కిరణ్ బృందం శస్త్ర చికిత్స నిర్వహించారు. పొట్టలో చుట్టుకుపోయిన వెంట్రుకల చుట్టను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ గొంతు వరకూ వ్యాప్తి చెందడంతో శస్త్ర చికిత్స క్లిష్టతరంగా మారిందన్నారు. ఈ తరహా కేసులను ట్రైకోబెజార్‌గా పిలుస్తామని, ఇలాంటి వాటిని చూడటం చాలా అరుదని చెప్పారు.



యువతి పొట్టలో నుంచి తొలగించిన వెంట్రుకల చుట్ట



98.19 శాతం పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా జిల్లాలో 2,33,767 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉండగా 2,29,528 మందికి ఇచ్చారు. మొత్తం 98.19 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. జిల్లాలో చల్లపల్లి, మచిలీపట్నం మండలం, ఉయ్యూరు అర్బన్ ప్రాంతాలు పింఛన్ల పంపిణీలో మొదటి మూడు స్థానాలు సాధించినట్లు డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు.

కార్తికేయుని సన్నిధిలో విశ్రాంత ఐఏఎస్ అధికారి

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పూర్వపు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటం, లడ్డుప్రసాదాలు అందజేశారు. తహసీల్దార్ కె.నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష్మీకాంతానికి స్వామివారి చిత్రపటం ఇస్తున్న అధికారులు

‘ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన’లో వేగం పెంచండి

టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలోని ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆమె టెలీకాన్ఫరెన్స్‌లో శుక్రవారం క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకుని ఈ నెల 21వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. గడువు సమీపిస్తుండటంతో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక దృష్టిసారించి అన్ని నియోజకవర్గాల్లో బూత్‌స్థాయి అధికారులతో ఓటర్ల జాబితా పక్కాగా పరిశీలించాలన్నారు. ఓటర్లు, జనాభా నిష్పత్తిని కూడా సరిచూసుకోవాలన్నారు. మృతి చెందిన, వలస వెళ్లినా, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్లిన మహిళా ఓటర్లను సరైన విధానం అనుసరించి తొలగించాలన్నారు. ప్రతి ఓటరుకు ఇంటి సంఖ్య తప్పనిసరిగా వేయాలన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు పక్కా ఆధారాలు తీసుకోవాలన్నారు. ఒకే ఇంటి సంఖ్యలో ఎక్కువగా ఓట్లు ఉంటే వాటిని నిశితంగా పరిశీలించాలన్నారు. వారానికి ఒకసారి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా గురించి వివరించాలన్నారు. అభ్యంతరాలు ఉంటే వారి నుంచి తీసుకుని విచారించి తగిన విధంగా పరిష్కరించాలన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్ణయించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతి సచివాలయ పరిధిలో ఐదు ఆటలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

ఆలయానికి రూ.1,00,116 విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలోని శ్రీతిరుపతమ్మ ఆలయానికి శుక్రవారం గుంటూరుకు చెందిన భక్తులు వెనిగళ్ల చంద్రశేఖర్, అరుణకుమారి దంపతులు, సాయిమహేష్ దంపతులు రూ.1.00,116 విరాళాన్ని ఆలయ ఈఓ కె.రమేష్‌నాయుడు, చైర్మన్ ఇంజం చెన్నకేశవరావుకు అందజేశారు. విరాళం నగదులో రూ.50 వేలు ఉపాలయంలో అంకమ్మవారి ఆలయ గోపురం వెండి తాపడం తయారీకి, రూ.50,116 గోవుల సంరక్షణకు వినియోగించాలని దాతలు కోరారు. అనంతరం దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

8న మినీ జాబ్ మేళా

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8న మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద ఉన్న ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసులో ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మినీ జాబ్ మేళా జరుగుతుందన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ–టెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు మినీ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 97000 92606, 96033 68324 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కమీషనర్ వారి కార్యాలయము, ఆర్ & అర్, గొల్లపూడి, విజయవాడ. ఫోన్ నెం. 8008227790

బహిరంగ వేలం ప్రకటన

కమీషనర్ ఆర్ & అర్ వారి కార్యాలయమునకు చెందిన ప్రభుత్వ వాహనం 2.5 V 2008 మోడల్, ఇన్నోవా కారు నెం. AP 10 AQ 4587ను ఉన్నది ఉన్నట్లుగా ది. 09.08.2023 బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కార్యాలయమువద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ధరావతు సొమ్ము రూ. 5000/- చెల్లించి పాల్గొనగలరు.
సం/- శ్రీధర్ చెరుకూరి, IAS, కమీషనర్, ఆర్ & అర్

12న జాతీయ స్థాయి మహిళా కవి సమ్మేళనం



మహిళా కవి సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గుత్తికొండ, పూర్ణచందు, తేళ్ల అరుణ, సంఘ సభ్యులు

విజయవాడకల్చరల్: నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) 6వ వార్షికోత్సవం సందర్భంగా 12వ తేదీ శనివారం సంఘ ఆధ్వర్యంలో విజయవాడ బందరురోడ్డులోని మాకినేని బసవ పున్నయ్య భవన్‌లో జాతీయ స్థాయి మహిళా కవి సమ్మేళనం నిర్వహిస్తునట్లు సంఘం గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలిపారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను వెల్లడించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కవయిత్రులు పాల్గొంటారని వివరించారు. సమావేశ మందిరానికి వనితా వనం– కవితా సౌరభం అనే నామకరణం చేశామన్నారు. కార్యక్రమంలో ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్, రచయిత్రులు కుప్పిలి పద్మ, వాడ్రేవు వీర లక్ష్మీదేవి, కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందుతోపాటు సాహిత్యరంగానికి సంబంధించిన అనేక మంది పాల్గొంటారని, పుస్తక ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. సాహితీ రంగంలో విశేషమైన కృషి చేసిన డాక్టర్ కొలకలూరి ఆశాజ్యోతి, మందరపు హైమావతి, డాక్టర్ మస్తానమ్మ, కె.సుబ్బలక్ష్మమ్మ, చివుకుల శ్రీలక్ష్మి తదితరులను సత్కరిస్తామని తెలిపారు. సమావేశంలో రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కోశాధికారి బీరం అరుణ, ఎన్టీఆర్ జిల్లా రచయిత్రుల సంఘం కన్వీనర్ జోస్యభట్ల స్వాతి, సామినేని శైలజ తదితరులు పాల్గొన్నారు. పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

విజయ డెయిరీలో మోగిన ఎన్నికల నగారా

- మూడు డైరెక్టర్ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్
- 7న నామినేషన్లు, 8న ఉపసంహరణ, 12న ఎన్నికలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి బోర్డు డైరెక్టర్ల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల అధికారి ఎల్.గురునాథం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. రొటేషన్ పద్ధతిలో పదవీ కాలం ముగుస్తున్న ముగ్గురు పాలకవర్గ సభ్యుల స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. మొత్తం మూడు స్థానాలలో రెండు జనరల్ కేటగిరీకి చెందినవి కాగా, మరొక స్థానం మహిళా కేటగిరీకి చెందింది. 7వ తేదీ పాలప్రాజెక్టు ఆవరణలోని క్షీరదర్శిని హాల్‌లో నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన అనంతరం సాయంత్రం 5 గంటలకు జాబితా విడుదల చేస్తారు. 8వ తేదీ ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ పక్రియ కొనసాగుతుంది. అనంతరం తుది జాబితా ప్రకటించడంతో పాటు అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయిస్తారు. 12వ తేదీ ఉదయం నుంచి పోలింగ్ ప్రక్రియ జరుగుతుంది. మధ్యాహ్నం 3 గంటలకు ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడిస్తారు. పోటీ లేని పక్షంలో 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఫలితాలను వెల్లడిస్తామని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

వెంట్రప్రగడ (పెదపారుపూడి): ఇంట్లో ఉరివేసుకుని మహిళ మృతి చెందిన సంఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పల్లా నాగకళ్యాణి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంట్రప్రగడ శివారు పెద్ద ఎస్సీ కాలనీ చెందిన దగాని సౌందర్య (24) శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్టు గ్రామస్తులు సమాచారం ఇచ్చారన్నారు. మృతురాలి భర్త దగాని శోభనాద్రి, అత్త, వేధింపుల వల్లే తమ కూతురు ఉరి వేసుకుని చనిపోయిందని మృతురాలు తండ్రి సాతులూరి జోజి బాబు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. మృతురాలిది ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామం. మృతురాలికి పాప, బాబు ఉన్నారు.

దోపిడీ, హత్యాయత్నం కేసులో ఇద్దరికి ఏడేళ్ల జైలు

విజయవాడస్పోర్ట్స్: ఓ వ్యక్తిని బెదిరించి దోపిడీ చేసి, అతన్ని హత్య చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులకు ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తూ విజయవాడ ఏడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్.నాగేశ్వరరావు శుక్రవారం తీర్పు చెప్పారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన ఓ వ్యక్తి పెయింటింగ్ పనులు చేసి జీవనం సాగించేవాడు. పెయింటింగ్ సామగ్రి కొనుగోలు చేసేందుకు 2021 నవంబర్ ఆరో తేదీన విజయవాడ వన్‌టౌన్‌లోని గద్దబొమ్మ సెంటర్‌కు వచ్చాడు. అదే సమయంలో విజయవాడ గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన గంజిరిబోయిన ప్రసాద్, కొరపాటి నాగేశ్వరరావు అక్కడకు వచ్చి పెయింటర్‌ను డబ్బులు ఇవ్వమని బెదిరించగా, అతడు అందుకు నిరాకరించడంతో అతని రెండు చేతులను వెనక్కి విరిచి కత్తితో దాడి చేశారు. ఈ ఘటనలో పెయింటర్‌కు ఛాతీపై తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.జేమ్స్ న్యాయస్థానానికి వాదనలు వినిపించారు. 11 మంది సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నిందితులు గంజరిబోయిన ప్రసాద్, కొరపాటి నాగేశ్వరరావులకు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారు.

APS RTC
టెండరు ప్రకటన

[illegible] PNBS, విజయవాడ [illegible] http://www.apsrtc.ap.gov.in/tenders) [illegible] APSRTC [illegible]
[illegible] PNBS/VJA [illegible] సం/- [illegible] PNBS, విజయవాడ.

కెనరా బ్యాంక్ Canara Bank
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, 40-6/2-16, 1వ అంతస్తు, శ్రీ స్వేర్, మొగల్‌రాజపురం, విజయవాడ-10.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible] M/s [illegible] రూ.1,55,88,981.39 + [illegible] తేది 23.08.2023 [illegible]

ఇ-వేలం తేది: 23.08.2023, ఉ॥10.30 గం.ల నుండి ఉ॥11.30 గం.ల వరకు

[illegible] 10% [illegible] 209272434 [illegible] CNRB0013767 [illegible] 21.08.2023 [illegible] 4.30 [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 78.71 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 7.871 లక్షలు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్చాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విజయవాడ, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2493147
ఇ-వేలం [illegible] https://www.bankeauctions.com [illegible] మొబైల్: 9948182222.
తేది: 04.08.2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
Pedana Municipality
e-procurement notice

Roc No. 311/2023-E1, Dt. 04-08-2023

Sl. No.	Name of the work	Estimate Contract Value
1.	Providing Infrastructure facilities and Renovation to the Community Hall in 4th ward of Pedana Municipality under MPLADS 2022-23 funds-(1 work)	Rs. 13,09,843/-

Last Date/ Time of Receipt of Tender : **18-8-2023 at 11:00 am**
Name and Address of the Municipal Commissioner:
Municipal Commissioner, Pedana Municipality PIN Code No: 521 366
Fax: 08672-248639
Further details can be seen @ e procurement market place **http://tender.apeprocurement.gov.in**
Sd/- **B. Mahendra,** Commissioner, Pedana Municipality.

సాక్షి డైరెక్టర్ పీవీకే ప్రసాద్‌కు పితృవియోగం



పి.మాధవరావు

మంగళగిరి: సాక్షి దినపత్రిక డైరెక్టర్ పీవీకే ప్రసాద్ తండ్రి పాలడుగు మాధవరావు(92) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరు జిల్లా మంగళగిరిలోని కుమారుని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఈయన స్వగ్రామం కృష్ణాజిల్లా ముస్తాబాద. పశ్చిమగోదావరి జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంకులో కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. మాధవరావు భార్య హైమావతి 2019లో కాలం చేశారు. ఆయనకు ఓ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శనివారం మంగళగిరిలో మాధవరావు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పెనమలూరు: కానూరులో ఓ మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తి బంగారు గొలుసు చోరీ చేయటంతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ ఎం.కిషోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం కానూరు పిన్నమనేని టీచర్స్ కాలనీకి చెందిన కొణిజేటి సుజాత భర్త వంశీకృష్ణ, ఇద్దరు పిల్లలతో కలసి ఉంటోంది. భర్త ప్రైవేటు ఉద్యోగం చేస్తాడు. సుజాత తమ పిల్లలను స్థానికంగా ఉన్న ఒక పాఠశాలలో ప్రతి రోజూ దించి పాఠశాల ముగిసిన తరువాత తిరిగి ఇంటికి తీసుకు వస్తుంది. యథావిధిగా గురువారం సాయంత్రం 4 గంటలకు పిల్లలను పాఠశాల నుంచి తీసుకురావటానికి సుజాత వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి ఆమె మెడలో బంగారు గొలును తెంచుకుని పారిపోయాడు. పోయిన బంగారు గొలుసు విలువ దాదాపు రూ.1.25 లక్షలు ఉంటుందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

పెనమలూరు: గంగూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు శుక్రవారం మృతి చెందింది. పెనమలూరు సీఐ ఎం.కిషోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం గంగూరు కాలువ కట్టపై ఎ.ఆదినారాయణ కుటుంబ సభ్యులతో నివశిస్తున్నాడు. అతను సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అతని సోదరుడు లక్ష్మీనారాయణ గంగూరు సెంటర్‌లో టిఫిన్ బండి వ్యాపారం చేస్తాడు. గురువారం రాత్రి 10.30 గంటలకు సోదరులు ఇద్దరు టిఫిన్ బండి వద్ద ఉండగా తల్లి లక్ష్మీదేవి(60), మనవరాలు సంజనకుమారితో కలసి వచ్చింది. రాత్రి పొద్దుపోయింది, ఇంటికి రమ్మని కుమారులు ఆదినారాయణ, లక్ష్మీనారాయణకు చెప్పి తిరిగి ఇంటికి వెళ్లటానికి బందరు రోడ్డు దాటుతుండగా కంకిపాడు వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని కారు లక్ష్మీదేవిని ఢీకొట్టి ఆగకుండా వెళ్లి పోయింది. ఈ ఘటనలో లక్ష్మీదేవికి తీవ్ర గాయాలవటంతో 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అత్యవసర వైద్య చికిత్సకు చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి శుక్రవారం మృతి చెందింది. ఈ ఘటనపై కుమారుడు ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

పామర్రు: గ్రామంలో ఓ వ్యక్తి మృతిని అనుమానాస్పద మృతిగా శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని అరండల్‌పేటకు చెందిన యార్లగడ్డ పరశురాం(39) భార్య లావణ్య, 9 ఏళ్ల కుమార్తెతో గత కొన్ని ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. గత కొంత కాలంగా పరశురాం పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ ఈ విషయమై భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో అనారోగ్య సమస్యలు తీవ్రతరం కావడంతో గురువారం రాత్రి పరశురాం ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని గ్రహించిన కుటుంబసభ్యులు పరశురాంను హుటాహుటిన ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పరశురాం మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని భౌతికకాయాన్ని గుడివాడ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పామర్రు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
జోనల్ ఆఫీస్: స్ట్రెస్ట్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్
నెం. 3-5-822/5, 1వ అంతస్తు, హైదర్‌గూడ, హైదరాబాద్-500029
ఫోన్: 040-23421645, ఇ-మెయిల్: armhyd@bankofbaroda.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(రూల్ 8(6) & 6(2) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 6(2)లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలము అమ్మకము ప్రకటన. [illegible]

[illegible] 12.09.2023 [illegible] 13,05,73,351.41 [illegible] 31.05.2022 [illegible] 8,49,74,357.40 [illegible] 01.07.2022 [illegible]

[illegible]

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము
రూ. 12,74,34,000/-	రూ. 1,27,43,400/-

[illegible] 12.09.2023 [illegible] 22.08.2023 [illegible]

[illegible] https://www.bankofbaroda.in/e-auction.htm [illegible] https://ibapi.in [illegible] 040-23421645, [illegible] 9030939389 & 9740203350 [illegible]
తేదీ:04.08.2023 ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ధార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1)ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, (అకౌంట్ నెం.4242008700001107 & 424200IL00000036) ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్: శ్రీమతి దాశరపు పార్వతి, హామీదారు: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాశరపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ సలకుర్తి ఇమ్మాన్యుయేలు బాబు, శ్రీ జవటూరి జయరామ్, శ్రీ మల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం, బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ-424200, విజయవాడ. డిమాండ్ నోటీసు తేది.29-09-2021 ప్రకారం తేది: 08-06-2021 (ఎన్‌పిఏ తేది) నాటికి బకాయి రూ.5,36,10,724.51 పై. (అక్షరాల ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల పది వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల యాభై ఒక పైసలు మాత్రమే) మరియు తేది.01-06-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 07-12-2021, భౌతిక స్వాధీనతా తేది : 23.05.2023 వ.నెం.1 & 2 ఆస్తుల కొరకు

ఐయానా చెల్లింపునకు ఆఖరు తేది : 21-08-2023, సాయంత్రం 4 గం.ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-
ఇ -వేలం తేది మరియు సమయం : 22-08-2023 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు	

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	ఐయానా (ఇఎమ్‌డి)
1) శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.8692/2014, తేది:21.11.2014): ఐటమ్ నెం.1: ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్డు, రెవెన్యూ వార్డు నెం.25, సమీప డి.నెం.25-117, కొత్త డి.నెం.25-229/1, [illegible] 3767.80 [illegible] 52.95 [illegible] 44.22 [illegible] ఐటమ్ నెం.2: [illegible] 3767.80 [illegible] 1025 [illegible] 409 [illegible] 8692/2014, తేది:21-11-21014 [illegible] 410 [illegible]	రూ. 23.00 లక్షలు	రూ. 2.30 లక్షలు
2) శ్రీమతి కట్టా స్వరాజ్యం గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.608/1985, తేది:09-04-1985): ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, [illegible] డి.నెం.514/1, [illegible] 514/1 [illegible] 0.06-3/4 [illegible] 326.70 [illegible] 5372, డి.నెం.13-2646 [illegible] 24.00 [illegible]	రూ. 28.00 లక్షలు	రూ. 2.80 లక్షలు
3) శ్రీ జవటూరి జయరామ్ గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.5675/2013, తేది:24-12-2013 [illegible] 157.75 [illegible] 135.90 [illegible] డి.నెం.4-11-44 [illegible] 24.00 [illegible] 11 [illegible] 9	రూ. 30.50 లక్షలు	రూ. 3.05 లక్షలు

2)ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ రాయ పూర్ణచంద్రరావు & శ్రీమతి రాయ పద్మావతి (అకౌంట్ నెం. 1083701000517 & 1083701000432) డి.నెం. 10-88, [illegible] 521110, ఆంధ్రప్రదేశ్. బ్రాంచ్ ఆఫీస్: విజయవాడ, ఎమ్‌జి రోడ్డు -108310, డిమాండ్ నోటీసు తేది.06-05-2021 ప్రకారం తేది: 31-03-2021 నాటికి బకాయి రూ.12,44,847.97 పై. [illegible] తేది.01-04-2021 నుండి [illegible] లాంఛనాత్మక స్వాధీనతా తేది : 28-12-2021, భౌతిక స్వాధీనతా తేది : 15.07.2023

ఐయానా చెల్లింపునకు ఆఖరు తేది : 21-08-2023, సాయంత్రం 4 గం.ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఇ -వేలం తేది మరియు సమయం : 22-08-2023 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు	

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	ఐయానా (ఇఎమ్‌డి)
శ్రీ రాయ పూర్ణ చంద్రరావు గారి పేరున గల ఆస్తి (గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3285/2017, తేది.13.12.2017 & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2689/2018, తేది.25.08.2018 [illegible] 361/1, డి.నెం.3-149 [illegible] 326 [illegible]	రూ. 12.40 లక్షలు	రూ. 1.24 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడును.
3. [illegible] వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.22-08-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 02-08-2023
ప్రదేశం : విజయవాడ
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్